# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 25-10-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-10-25 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-10-26 | 2022-10-27 | 2022-10-28 | 2022-10-29 | 2022-10-30 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 4.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.0 | 30.8 | 30.5 | 30.6 | 30.9 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 17.4 | 17.2 | 17.0 | 16.6 | 17.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 73 | 70 | 72 | 70 | 68 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 60 | 58 | 56 | 64 | 58 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.0 | 7.0 | 9.0 | 11.0 | 12.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 200 | 70 | 70 | 60 | 60 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 1 | 1 | 2 | 5 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 16-17 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

కందిలో మరూకా మచ్చల పురుగు నివారణగా వేప గింజల కషాయం 5 మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

పొడి వాతావరణం ఉన్నందున బాల్య దశలో వున్న వేరుశనగలో రసం పీల్చు పురుగులు నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోత చేపడుతున్న రైతులు పొడి వాతావరణం ఉన్న రోజుల్లో కోత చేపట్టి కాయలను బాగా ఆరబెట్టి గింజలో తేమ శాతం 8-9 ఉండేలా చూసి ప్లాస్టిక్ గోతాలలో నిల్వ చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| వరి | • ప్రస్తుతం నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • వరి నాట్లు చేపడుతున్న రైతులు తప్పనిసరిగా సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్ల ఊడ్పుకి 20 సెం.మీ. కాలి బాటలు వేసుకోవాలి. దాని వలన మొక్కలకు గాలి, వెలుతురు బాగా ప్రసరించి సుడి దోమ ఆశించే అవకాశాలు తగ్గుతాయి. • ప్రస్తుత వాతావరణం వరిలో పాముపొడ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ. (లేక) హెక్సాకోనజోల్ 2 మి.లీ. (లేక) నేటివో 2 గ్రా. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • నాట్లు విత్తే వారం రోజుల ముందర కాండం తొలుచు పురుగు ఆశించకుండా తప్పనిసరిగా కార్బో ఫ్యురాన్ గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి. |
| కంది | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు కందిలో మరూకా మచ్చల పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది నివారణగా వేప గింజల కషాయం 5 మీ.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| మైజ్ | • మొక్క జొన్నలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్లోరాంట్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వు లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10 కిలోల తవుడు + 2 కిలోల బెల్లం మరియు 2 కిలోల నీరు కలిపి 24 గంటల పాటు పులియ బెట్టి ఆ మిశ్రమానికి 100 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి సాయంత్రం పూట సుడులు లేదా మువ్వలలో వేయాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| వంకాయలు | ప్రస్తుత వాతావరణం కూరగాయ పంటలలో రసం పీల్చు పురుగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా డైఫెంతియురాన్ 1.2 గ్రా. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |